990

రెండవప్రచురణము.—1937.

# ఆంధ్ర కాంగ్రెస్ సోషలిస్టుపార్టి

## నిబంధనలు, కార్యవిధానము.

"ప్రపంచ కార్మికులారా యేకముకండు!
సంకెళ్ళు తప్ప మీకు పోయేదేదిలేదు.
లోకమంతా మీదే అవుతుంది."

పబ్లిషర్:
మద్దూరి అన్నపూర్ణయ్య,
ప్రధానకార్యదర్శి

మార్చి 1937

వెల అణా,

OF THE REGISTRAR OF ... 27 FEB 1939

# కార్యనిర్వాహకవర్గము.

ప్రధానకార్యదర్శి

కామ్రేడ్

,, 1. మద్దూరి అన్నపూర్ణయ్య, రాజమహేంద్రవరం,

సంయుక్త కార్యదర్శులు.

,, 2. పి. సుందరయ్య, 2/61 బ్రాడ్వే, మదరాసు.

(ఈయన నిర్బంధమున నుండుటచే యీయనస్థానే కామ్రేడ్ చండి జగన్నాథం, నెల్లూరు ఎన్నుకోబడెను.)

,, 3. క్రొవ్విడి లింగరాజు, రాజమండ్రి.

,, 4. బి. యస్. రంగశాయి, ఏలూరు

సభ్యులు.

,, 5. గౌతు లత్సన్న, బారువ, గంజాం జిల్లా.

,, 6. దర్శి సుభద్రమ్మ, మల్లిమడుగులవారివీధి విశాఖపట్నం.

,, 7. కంభంపాటి సత్యనారాయణ, సూర్యారావుపేట, కాకినాడ.

,, 8. నండూరి ప్రసాదరావు, రాజమండ్రి.

,, 9. అల్లూరి సత్యనారాయణ, ఆంధ్రరత్నభవనం బెజవాడ.

,, 10. తణికెళ్ల వెంకటచలపతి, భీమవరం, పశ్చిమగోదావరి.

,, 11. కాళీపట్నం శేషశాయి, డిటో

,, 12. కె. కుటుంబరావు, బెజవాడ.

,, 13. ఇంటూరి వెంకటేశ్వరరావు, బెజవాడ.

,, 14. పోలేపెద్ది నరశింహామూర్తి, తెనాలి.

,, 15 దుర్భా కృష్ణమూర్తి, కొత్తపేట, గుంటూరు.

,, 16. పి. పి. శివయ్య, బ్రాడీపేట, గుంటూరు.

,, 17. చెలసాని వాసుదేవరావు, భట్లపెనుమర్రుపోష్టు కృ. జి.

# ఆంధ్ర కాంగ్రెసు సోషలిస్టుపార్టీ

## నిబంధనలు.

OFFICE OF THE REGISTRAR
23 FEB 1939

సభ్యత్వమున కర్హతలు:

1. (అ) అఖిలభారతకాంగ్రెసు సోషలిస్టుపార్టీవారి ఆదర్శమును నియమావళిని అంగీకరించిన వారే పార్టీసభ్యులుగా నుండుట కర్హులు.

(ఆ) ఇండియన్ నేషనల్ కాంగ్రెసులో సభ్యులుగా నున్నవారే యీపార్టీలో సభ్యులుగా నుండ నర్హులు.

(ఇ) ఏ కుల, మత కక్షలలోను, సంస్థలలోను సభ్యులుగా లేనివారును, కాంగ్రెసు సోషలిస్టుపార్టీవారి అభిప్రాయములో, తమపార్టీ ఆదర్శములకు కార్యక్రమమునకు విరుద్ధాశయములు గల యేయితరరాజకీయ కక్షికిని చెందనివారును మాత్రమే యీపార్టీలో చేరుట కర్హులు.

(ఈ) చేరిన తేదీనుండి ప్రతిసభ్యుడును మూడుమాసాల పాటు శిక్షణ (*probation*) లోనుండును. ఆకాలములో పార్టీ సభలలో వోటుహక్కుమాత్రము తప్ప మిగతా సభ్యత్వ హక్కులు ఉండును.

(ఉ) ప్రతిసభ్యుడును మార్క్సు సిద్ధాంతములను అంగీకరింపవలెను. విప్లవతత్వమును, పద్ధతిని [*Technic*] అర్థముచేసుకోవలెను. వర్గపోరాటముయొక్క శాస్త్రమును అభ్యాసవిధులను

తెలుసుకోవలెను. ప్రభుత్వముయొక్క స్వభావమును, సామ్యవాదపద్ధతిపై నేర్పడు సమాజమును నిర్మించుటకు వలయుసాధనములను గ్రహించవలెను.

(ఊ) మెంబరుషిప్పు అప్లికేషను, ఏకారణములను తెలుపకయే తిరస్కరించుటకు, ఆంధ్ర కాంగ్రెస్ సోషలిష్టుపార్టీ కార్యనిర్వాహకులకు హక్కు గలదు.

2. ఇందలిసభ్యులు సాధారణ(ordinary) సభ్యులనీ పని చేయు [active] సభ్యులనీ రెండురకములుగా నుందురు. ఈ పార్టీ ఉద్దేశముల కొరకు ప్రతిదినకార్యక్రమము కొరకు, పని చేయువారు యాక్టివుమెంబర్ల జాబితాలో వుంచుటకు అర్హులు. సభ్యత్వపురీతి నిశ్చయించుబాధ్యత కార్యనిర్వాహకవర్గము మీద నున్నది. వారి, వారి పనిని బట్టి, కార్యనిర్వాహక వర్గము, దఫాదఫా యీజాపితాలను తనిఖీజేసి మార్చుచుందురు.

3. కార్యనిర్వాహకసభకు, ఏమెంబరునయిననూ, సభ్యత్వమునకు జెందు అధికారములను, తాత్కాలికముగా అమలు జరుపకుండాజేయుటకు అధికారముగలదు. ఇందు ఏదయినా, ముందురాబోవు కాన్ఫరెన్సుకు, సభ్యుని దరఖాస్తుమీద, కార్యనిర్వాహకసభ్యుల ఆర్డరును రద్దు చేయుటకు గాని అంగీకరించుటకు గాని అధికారము గలదు.



## పార్టీసభ.

4. కార్యనిర్వాహకసభ్యులు తమంతట తాముగాని, నూటికి 33 వంతున, ఉన్నసభ్యులమొత్తము వద్దనుంచి పంపబడ్డ అర్జీ మీదగాని, అవసరసభలను జరుప వలెను.

## ప్రతినిధులు.

ప్రాతినిధ్యమునకు అర్హులు :—

(అ) యాక్టివు మెంబర్లు అందరు.

(ఆ) రాష్ట్రములోనున్న, ప్రతిజిల్లాలోనూ ఉన్నప్రతి అయిదు మెంబర్లకు ఒకమెంబరును పంపుటకు అధికారము గలదు.

## కార్యనిర్వాహకసభ.

5. కార్యనిర్వాహకసభయందు, ఒక జనరల్ సెక్రటరీ, ముగ్గురు సంయుక్త కార్యదర్శులు, పదముగ్గురుకార్యనిర్వాహక సభ్యులు ఉందురు.

కార్య నిర్వాహకసభ్యులు సింగిల్ ట్రాన్స్ఫరబుల్ వోటు ప్రకారం సాంవత్సరిక సభలో ఎన్నుకొనబడుదురు.

కార్య నిర్వాహక సభలోవచ్చుఖాళీలను కార్యనిర్వాహక సభవారే పూర్తిచేయుదురు. కారకనిర్వాహకసభ్యత్వమునకు యాక్టివు మెంబర్లు మట్టుకే అర్హులు.

కార్యనిర్వాహకసభకు కనీసము ఆర్గురుమెంబర్లుండవలెను. ఆసభ సమావేశమవనిమెడల యీనియమము గమనించ నవసరము లేదు.

### పోష్టుద్వారా కార్యనిర్వహణ

6. కార్యనిర్వాహకవర్గమువారు తమవిధానములను పోష్టుద్వారా సభ్యులకు పంపి నిర్ధారణ చేయవచ్చును.

### జిల్లాసభలు

7. ప్రతిజిల్లాయందును జిల్లాశాఖ జిల్లా కార్యదర్శియొక్క రీతో ఏర్పరుపబడును.

### చట్టములు

8. పార్టీ చట్టములకు వ్యతిరేకముగాని చట్టములను, చేయుటకు కార్యనిర్వాహకసభ్యులకు అధికారముగలదు.

### సవరణలు.

9. నిబంధనలలో సవరణ కావలసిన యెడల సాంవత్సరిక సభలోగాని అవసరసభలో గాని అధికసంఖ్యాకుల ఓట్లను బట్టి చేయుటకు హక్కు గలదు.



# ఆలిండియాకాంగ్రెసు సోషలిస్టుపార్టీ ప్రోగ్రామ్.

### ఆదర్శము.

1. ఉత్పత్తిదారు లగు జనసామాన్యమునకు రాజ్యాధికారము వశము జేయుట.

2. దేశముయొక్క ఆర్థికజీవితాన్ని ప్రభుత్వమే నియమితపద్ధతిప్రకారం నడపుచు అభివృద్ధిపరచుట.

3. ఉత్పత్తి, పంపకము, మారకముల అన్నిసాధనములను క్రమేణా సంఘపరమొనర్చుటకుగాను ముందుగా ముఖ్యమును, మూలకందములగు పరిశ్రమలను (ఉక్కు, బట్టలు, జనుము, రైళ్ళు, ఓడలు, కాఫీ, రబ్బరు మున్నగుతోటలు, గనులుమున్నగునవి) బ్యాంకులు, ఇన్స్యూరెన్సులు, యితరసాంఘికావసరము లగువ్యాపారములు మున్నగునవి సమాజపరమొనర్చుట.

4. విదేశవ్యాపారమును ప్రభుత్వమే జరుపవలెను.

5. సమాజపరమొనర్పబడని ఆర్థికజీవనములో ఉత్పత్తి, పంపకము, పెట్టుబడులకై సహకారపరపతిసంఘాలను నెలకొల్పుట.

6. సంస్థానాధీశులు జమీందారులు, భూస్వాములు, ఇతరులను కొల్లగొట్టిజీవించు సకలవర్గములను ముదరాలేకుండా తొలగించుట.

7. కర్షకులకు భూమినితిర్గి పంచుట.

8. సహకారపద్ధతులను, సాంఘికవ్యవసాయ పద్ధతిని ప్రభుత్వము ప్రోత్సహించి, వృద్ధిపొందించుట.

9. కార్మికకర్షకుల అప్పులను రద్దుచేయుట.

10. పనిచేయుటకు హక్కునుగుర్తించుట, లేకున్న ప్రభుత్వమే పోషించుటకు బాధ్యత వహించుట.

11. ఆర్థికసంపత్తియొక్క వుత్పత్తి, పంపకములలో, కడకు "శక్తికొద్ది పనిజేయుంచి, అవసరముకొద్ది ప్రతిఫలమిచ్చు" సూత్రము మూలాధారము.

12. వృత్తుల ప్రకారము ఏర్పరుపబడ్డ నియోజకవర్గాల ద్వారా మేజర్లకందరకు ఓటింగుహక్కు.

13. ప్రభుత్వము మతములమధ్య పక్షపాతముగాని భేదముగాని చూపకుండుట, కుల మతవివక్షతలకు ప్రభుత్వము తావీయకుండుట.

14. నరనారీభేదములను ప్రభుత్వము పరిగణించకుండుట.

15. పబ్లిక్ డెట్ ఆఫ్ ఇండియా (హిందూదేశపు ఉమ్మడి అప్పు) అనబడే అప్పును ఎగకొట్టుట.



పనిచేయువిధానము:—

1. ఇండియన్ నేషనల్ కాంగ్రెసును సరియైన సామ్రాజ్యవాద వ్యతిరేకసంఘముగా నొనర్చుటకు దానిలోచేరి పనిచేయుట.

2. కూలీలయొక్క రైతులయొక్క నిత్యఆర్థిక, రాజకీయ పోరాటాలలో పాల్గొనుచు, దాన్నివృద్ధిపొందించుటకు, ప్రజాసామాన్యముయొక్క వర్గపోరాటాన్ని బలవత్తరముచేయుటకు, స్వాతంత్ర్యసంపాదనకు, సోషలిజంస్థాపనకు అవసరమైన, బలీయమైన ప్రజాసామాన్య వుద్యమమును లేవదీయుటకు కూలీసంఘాలను, రైతుసంఘాలను నెలకొల్పుట, ఇదివరకే ఉన్నవాటిలోజేరి పనిచేయుట.

3. పార్టీకార్యక్రమాన్ని ఇతరులసహాయము సంపాదించి బలపర్చుటకుగాను యువజనసంఘాలను, స్త్రీసంఘాలను, వాలంటీరుసంఘాలను మున్నగువాటిని ఏర్పర్చుట, వాటిలోపాల్గొనుట.

4. అన్నిసామ్రాజ్యవాదయుద్ధాలను తీవ్రముగా నిరోధించుట అట్టివి, ఇతరములైనవి క్లిష్టపరిస్థితులు సంభవించునెడల జాతీయ పోరాటాన్ని ద్విగుణీకృతము చేయుటకై ఉపయోగించుట.

5. ఎట్టిసమయములందును రాజ్యాంగసమస్యలలో బ్రిటిషుప్రభుత్వముతో ఎట్టిరాయబారాలు నడుపకుండుట.

6. హిందూదేశముయొక్క రాజ్యాంగప్రణాళికను ఏర్పరుచుటకు, రాజ్యాధికారము వశమైనతరువాత, కూలీల, రైతుల, ఇతరకష్టజీవులచే, లోకల్ కమిటీలద్వారా ఎన్నుకోబడ్డ ప్రతినిధులుకల్గిన కాన్స్టిట్యుయెంటు ఎసంబ్లీని సమావేశపర్చుట.

వెంటనేకోరు కోర్కెలు.

రాజకీయం:—

1. వాక్స్వాతంత్ర్యము, ముద్రణాస్వాతంత్ర్యము.

2. సంఘనిర్మాణస్వాతంత్ర్యము, సభాస్వాతంత్ర్యము.

3. జాతీయ వ్యతిరేకమును, కూలీహక్కులకు వ్యతిరేకమును అగుచట్టములను రద్దుచేయుట.

4. జాతీయస్వాతంత్ర్యోద్యమములో పాల్గొన్నందులకు లాగుకొనబడిన భూములను తిరిగిరైతులకు, కవులుదార్లకు యిచ్చివేయుట.

5. విచారణలేకుండా జైలునందుంచబడిన రాజకీయ ఖైదీలనందరిని విడుదల చేయుట. రాజకీయకారణములచే దేశబహిష్కారము, నిర్బంధనముమున్నగు వాటిని రద్దుచేయుట.

6. నిర్బంధ ఉచితప్రాథమికవిద్య గఱపుట, చదువను వ్రాయను రానిపెద్దలకు చదువు చెప్పుట.

8. హిందూదేశ ప్రభుత్వపుసైనికఖర్చులో, అధమము 50వవంతు తగ్గించుట.



8. మతసంబంధమైన దాన ధర్మములకొసంగబడు ధనముపై పెత్తనమువహించి వృథాకాకుండ సక్రమముగా వినియోగపడునట్లు చూచుట

ఆర్థికం:—

9. ప్రజోపయోగము లగు అన్నిశాఖలను మునిసిపాలిటీలవశ మొనర్చుట

10. ప్రత్యక్ష పరోక్ష వడ్డీవ్యాపారమును హద్దుప్రకారము నడిపించుట.

11. కూలీల-రైతుల అప్పులను రద్దుచేయుట.

12. నిర్ణీత మొత్తమునకు మించిన వ్యవసాయికరాబడితో సహా అన్నివిధముల ఆదాయములమీద క్రమేణా హెచ్చుపన్నులను విధించుట.

13. క్రమేణా హెచ్చు ఆస్థిపై మరణానంతరపు పన్ను.

శ్రామికులకు సంబధించినవి.

14. దాస్యమునుండియు దాస్యమునకు దరిదాపుగా నుండునట్టి స్థితినుండియు కూలీలను రక్షించుట.

15. సంఘముల నేర్పరుచుకొనుటకు సమ్మె చేయుటకు పికెటింగు చేయుటకు హక్కు.

16. యజమానులచే విధిగాసంఘములను గుర్తింపచేయుట

17. జీవనమునకు సరిపడుజీతము వారమునకు 40గంటలు పని ఆరోగ్యకరమైన ఇండ్లు, పనిచేయుస్థలముల పారిశుధ్యము.

18. నిర్వ్యాపారతకు, రోగములకు వృద్ధాప్యమునకు, అపాయములకు భీమా.

18. కూలీలందరకు నిండుజీతముతో సంవత్సరమునకు నెలరోజులు, గర్భిణీస్త్రీలకు నిండుజీతముతో రెండునెలలు శలవు.

20. చదువుకొనే వయస్సు గల పిల్లలను ఫాక్టరీలలో పనిజేయుటను, 16ఏండ్లకు లోబడిన పిల్లలను స్త్రీలను గనులలో పనిజేయించుటను, ఆపుట.

21. సమానమైనపనికి సమానమైనజీతాలు,

22 అడిగినపుడెల్ల జీతములను ప్రతివారము ఇచ్చుట

## వ్యవసాయికం

23. జమీందారీ తాలూక్దారీప్రదేశములలో ఎట్టిముదరా లేకుండ భూకామందు పద్ధతిని రద్దుచేయుట.

24. సహకార పద్ధతి వ్యవసాయముచేయుటను ప్రోత్సాహించుట.

25. శిస్తు బకాయీలను రద్దుచేయుట.

26. రాబడిలేని భూములపై శిస్తులను, పన్నులను పూర్తిగా తొలగించుట.



27. భూమిశిస్తులు, పన్నులు అధమం 50 0/0 చొప్పున తగ్గించుట.

28. రైతులపై వసూలుచేయబడే జమీందారీ నజరానాల నన్నిటిని రద్దుచేయుట, రద్దుచేయనివారిని శిక్షించుట.

29. అక్రమమైన వసూళ్ళను, బలవంతపుపనిని శిక్షార్హముచేయుట.

30. శిస్తులకుగాని, అప్పులకుగాని జప్తుచేయునపుడు, కాపురముండుయింటిని వ్యవసాయపు పనిముట్లు సామాన్య కుటుంబపోషణానికి సరిపోవు భూమిని మినహాయించుట.

---

## జోహార్ ! జోహార్ !!

కూలివాళ్ళము మేము కూలి వాళ్ళము మేము

కూడు గుడ్డా లేక కూలి పోతున్నాము॥

... ... ... ...

సోషాలిజమువచ్చె జోహారు కొట్టండి

జోగూల బోగాలు సూర్ణమై పోతాయి ॥కూలి॥

ఆడోళ్ళ కష్టాలు ఆకరై పోతాయి

అన్నాయములన్ని అడుగంటిపోతాయి ॥కూలి॥

జాతిబేదాలన్ని సస్తాయి సస్తాయి

కులము గిలములన్ని గోతిలో పడతాయి ॥కూలి॥

ఆస్తి పాస్తులన్ని అందరివౌతాయి

అందరు సమముగ అనుబవించొచ్చండి ॥కూలి॥

కాలుకిచ్చిబాబు కాల్మీద కాలేసి

కులికేటి కామందు కూలిపోతాడండి ॥కూలి॥

పనిసేయువాడేను పలమందు కంటాడు

పాటుపడనివాణ్ణి పస్తుండ పెడతాము ॥కూలి॥

పైరులు పంటలు పండించువారికే

బూదేవి అంతాను బుక్తమై పోతాది ॥కూలి॥

శక్తి కొలది పని రక్తిగ పుచ్చొచ్చును

అవసర మూకొద్ది అనుబావమిస్తాము ॥కూలి॥

సేతినిండాపని నీతిగా కల్పించి

ఆకలి సిచ్చును ఆర్పివేస్తామండి ॥కూలి॥

సామ్యవాదమునకు సామ్యమెచ్చటబాబు

బూలోకమందున ఆలోశనదియేల?

## లేవండోయ్!

ఆకలిమంటచే మలమలమాడే
అనాథులందరు లేవండోయ్!

... ... ... ...

అంతర్జాతీయపక్షమే
అశేషమానవ కులమైపోవున్
ప్రధానమగు సీయుంత్యా యుద్ధమున
పాల్గొన నందరు లేవండోయ్!

శ్రీనివాస ప్రెస్, రాజమండ్రి.

1011
1011 ...Rastra Kangressu Sanghika

# ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సాంఘిక వాదుల సంఘము.

## సాంఘికవాదుల (సోషలిస్టుల) కార్యప్రణాళిక.

### ప్రథమ ప్రచురణము.

1011

—:o:—

అఖిలభారత కాంగ్రెసు సాంఘికవాదుల సభవారు మే నెల 17 తేదీన నిర్ణయించిన కార్యప్రణాళికను, బెజవాడలో మౌలానా గౌస్ బేగ్ సాహెబుగారి అధ్యక్షతక్రింద జూను 23 తేదీన సమావేశమైన ఆంధ్రరాష్ట్రకాంగ్రెసు సాంఘికవాదుల (సోషలిస్టులు) సభవారు చర్చించిరి. వారి యనుమతిపైన వారిచే నిర్మింపబడిన, ఆంధ్రరాష్ట్రకాంగ్రెసు సాంఘికవాదుల సంఘము, 23 తేదీ రాత్రే సమావేశమై, కొలదిమార్పులతో, అఖిలభారత కార్యప్రణాళికను అంగీకరించినారు. ఆంధ్రరాష్ట్ర మండలి కార్మికకర్షకుల ప్రత్యేకావసరముల ననుసరించియే, ఆయామార్పులను స్థాయిసంఘమువారు చేసియున్నారు. ఇప్పుడటుల సవరింపబడిన కార్యప్రణాళికను ఆంధ్రమహాజనులకు నివేదించుచున్నాడను. ఆంధ్రసంఘమువారొనర్చిన మార్పుల సూచించుటకై, ఆయావిషయములవద్ద "ఆంధ్ర" అను గుర్తు పెట్టబడుచున్నది.

## ఆంధ్ర కాంగ్రెసు సాంఘికవాదుల కార్యప్రణాళిక.

రాజ్యాధికారము సంపాదించినపిమ్మట భారతీయ రాజ్యాంగమును నిర్ణయించడానికై సమావేశపరుపబడే "రాజ్యాంగనిర్మాణసభ వారి ఆమోదమునకై, కాంగ్రెసు సాంఘికవాదులు యీక్రింది కార్యక్రమమును నివేదింతురు."

1. వస్తువిషయముల నిర్మించు ప్రజలకే, రాజ్యాధికారము యివ్వవలెను.
2. జాతీయ స్వాతంత్ర్యమువలన కలుగదగు లాభములను అదృష్టులైన అల్పసంఖ్యాకులచే చెందకుండా చేయుడానికై దేశపు ఆర్థికవ్యవహారమంతటిమీద కార్మిక, కర్షకుల సంఘాలకే పెత్తన మివ్వవలెను.
3. దేశపు ఆర్థికపు జీవితాభివృద్ధియంతయు, ప్రభుత్వము చేతనే నిర్ణయింపబడి, పాలింపబడవలయును.
4. దేశ క్షేమమునకు అవసరమైన, ముఖ్యమైన, వర్తక వాణిజ్యములను, ప్రభుత్వాయత్తమైన సాముదాయక సంస్థలు నడుపవలెను. (అనగా, ఉక్కు, ప్రత్తి, జనపనార సంబంధమైన పరిశ్రమలు, రైల్వేలు, నావలు, గనులు, బాంకులు, మ్యునిసిపాలిటీ, జిల్లాబోర్డులచే నడుపబడదగు వాణిజ్యములు) వస్తువిషయముల నిర్మాణము, గొనుగోలు, యిచ్చి పుచ్చుకోలు వ్యవహారాలన్నియు క్రమముగా, సాముదాయక సంఘాల పెత్తనం క్రిందకు రావలెను.



5. విదేశ వ్యాపారాన్ని ప్రభుత్వమే నడుపవలెను.
6. సాముదాయక పెత్తనం క్రిందకురాని, వాణిజ్యవ్యాపారాలకై సహకార సంఘముల నిర్మించవలెను.
7. రాజులు, జమీందారులు, ప్రజలకు నష్టాలు కలిగించు పెత్తనాన్ని తొలగించవలెను.
8. రైతులకే భూమి అంతయూ చెందునట్లు, తిరిగి భూవిభజన చేయవలెను.
9. వ్యవసాయ మందంతట, లాభకరమైన సాముదాయక సాగుబడిని స్థాపించడానికై, ప్రభుత్వము యొక్కయు, సహకారసంఘముల యొక్కయు పెద్దకమతాల వృద్ధి చేయవలెను.
10. రైతులు, కూలీలు చెల్లించవలసిన పాత అప్పులను తగ్గించివేయవలెను.
11. ఆర్థికపు వస్తువిషయములను ప్రజలమధ్య పంచిపెట్టడములో, ఎవ్వరెవ్వరికెంతెంత అవసరమో అంత యివ్వడమే పరమావధిగా తలంచవలెను.
12. వృత్తులననుసరించి, వయస్సువచ్చినవారెల్లరికి వోటింగు హక్కు యివ్వవలెను.

### —: తాత్కాలిక అవసరాలు .—

1. ఉపన్యసించడానికి, పత్రికాప్రచురణకు స్వాతంత్ర్యము.
2. సంఘముల స్థాపించడానికి, నడుపడానికి స్వాతంత్ర్యము.

## ఆంధ్ర కాంగ్రెసు సాంఘికవాదుల కార్యప్రణాళిక.

రాజ్యాధికారము సంపాదించినపిమ్మట భారతీయ రాజ్యాంగమును నిర్ణయించడానకై సమావేశపరుపబడే “రాజ్యాంగనిర్మాణసభవారి ఆమోదమునకై, కాంగ్రెసు సాంఘికవాదులు యీక్రింది కార్యక్రమమును నివేదింతురు.”

1. వస్తువిషయముల నిర్మించు ప్రజలకే, రాజ్యాధికారము యివ్వవలెను.
2. జాతీయ స్వాతంత్ర్యమువలన కలుగదగు లాభములను అదృష్టులైన అల్పసంఖ్యాకులచే చెందకుండా చేయడానికై దేశపు ఆర్థికవ్యవహారమంతటిమీదకార్మిక, కర్షకుల సంఘాలకే పెత్తన మివ్వవలెను.
3. దేశపు ఆర్థికపు జీవితాభివృద్ధియంతయు, ప్రభుత్వము చేతనే నిర్ణయింపబడి, పాలింపబడవలయును.
4. దేశ క్షేమమునకు అవసరమైన, ముఖ్యమైన, వర్తక వాణిజ్యములను, ప్రభుత్వాయత్తమైన సాముదాయక సంస్థలు నడుపవలెను. (అనగా, ఉక్కు, ప్రత్తి, జనప నార సంబంధమైన పరిశ్రమలు, రైల్వేలు, నావలు, గనులు, బాంకులు, మ్యునిసిపాలిటీ, జిల్లాబోర్డులచే నడుపబడదగు వాణిజ్యములు) వస్తువిషయముల నిర్మాణము, కొనుగోలు, యిచ్చి పుచ్చుకోలు వ్యవహారాలన్నియు క్రమముగా, సాముదాయక సంఘాల పెత్తనం క్రిందకు రావలెను.



5. విదేశ వ్యాపారాన్ని ప్రభుత్వమే నడుపవలెను.
6. సాముదాయక పెత్తనం క్రిందకురాని, వాణిజ్యవ్యాపారాలకై సహకార సంఘముల నిర్మించవలెను.
7. రాజులు, జమీందారులు, ప్రజలకు నష్టాలు కలిగించు పెత్తనాన్ని తొలగించవలెను.
8. రైతులకే భూమి అంతయూ చెందునట్లు, తిరిగి భూవిభజన చేయవలెను.
9. వ్యవసాయ మందంతట, లాభకరమైన సాముదాయక సాగుబడిని స్థాపించడానికై, ప్రభుత్వము యొక్కయు, సహకారసంఘముల యొక్కయు పెద్దకమతాల వృద్ధి చేయవలెను.
10. రైతులు, కూలీలు చెల్లించవలసిన పాత అప్పులను తగ్గించివేయవలెను.
11. ఆర్థికపు వస్తువిషయములను ప్రజలమధ్య పంచిపెట్టడములో, ఎవ్వరెవ్వరికెంతెంత అవసరమో అంత యివ్వడమే పరమావధిగా తలంచవలెను,
12. వృత్తులననుసరించి, వయస్సువచ్చినవారెల్లరికి వోటింగు హక్కు యివ్వవలెను.

### —: తాత్కాలిక అవసరాలు .—

1. వుపన్యసించడానికి, పత్రికాప్రచురణకు స్వాతంత్ర్యము.
2. సంఘముల స్థాపించడానికి, నడుపడానికి స్వాతంత్ర్యము.

3. కార్మికులకు, జాతీయులకు వ్యతిరేకమైన శాసనముల నన్నిటిని ఉపసంహరించాలను.

4. శిక్షితులుగాని బందీలనందరిని వదలివేయుట.

5. జాతీయస్వాతంత్ర్య సంపాదనానికై, ప్రయత్నించిన ఏయేరైతులనుండి, వారివారి ఆస్థులను ప్రభుత్వము వశపఱచుకొన్నదో, ఆయా ఆస్థులను తిరిగి యిచ్చివేయవలెను.

6. ఉచిత, నిర్బంధప్రాథమికవిద్యను ప్రసాదించడం, వయోజనుల నిరక్షరజ్ఞానమును తొలగించడం.

7. అధమము సగానికైన రక్షణదళములపైని అయ్యే ఖర్చును తగ్గించుట.

8. మతవిషయకమైన ధర్మాదాయముల సక్రమముగా నడిపించుట.

—: ఆర్థికావసరములు :—

9. ప్రభుత్వముచేత రక్షింపబడునట్టి సహాయముబొందుచున్నట్టి వాణిజ్యములను ప్రభుత్వము పరీక్షించుచూ, కట్టడిచేయుట.

10. గృహపరిశ్రమలకు ప్రోత్సాహము కల్గించుట, వృద్ధిచేయుట, ఆపరిశ్రమలలోని కూలీల రక్షణార్థమై, యజమానులు, కూలీల ప్రతినిధులతోకూడిన "శ్రీదు బోర్డుల" నిర్మించుట. (ఆంధ్రి)



11. జాతీయ జీవితానికి అగత్యమయ్యే వాణిజ్యాలు, బాంకులు, ఖనిజసంపదలపై ప్రభుత్వమే పెత్తనము చేయుట.

12. సాధారణ ప్రజావసర సంబంధమైన వ్యాపారాలను స్థానిక సంస్థలు నడుపుట (ఎలెక్ట్రిసిటీ, నీటిసప్లై, పాలు, బియ్యము వగయిరా అమ్మకం).

13. మారకం, చెలామణిలోవుండే నాణ్యాలమీద ప్రభుత్వం సంపూర్ణముగా పెత్తనం చేయడం.

14. ప్రత్యక్షంగా, పరోక్షంగావుండే మితిమించిన వడ్డీరేట్లను కట్టడి చేయడం.

15. కొంత కనీసపు ఆదాయంపోగా, మిగిలిన అన్ని విధాల పొందబడిన సాంవత్సరీక ఆదాయాలమీద, క్రమక్రమముగా అధికమయ్యే ఆదాయపు పన్నులు వేయడం.

16. వారసత్వపు ఆస్థులమీద క్రమముగా హెచ్చుచుండే శిస్తు వేయడం. (ఈ 15, 16 మార్గాల ద్వారా వేయబడే శిస్తులు, సాధారణంగా వందకు తొంబదిమంది రైతులను బాధించవు. వారందరిమీద యిప్పుడు పడుచుండే భూమి, తదితర శిస్తులభారాన్ని తగ్గించడానికే ఈ శిస్తులు భాగ్యవంతులమీద వేయబడును.)

—: కార్మికుల అవసరాలు. :—

17. బానిసత్వమునుండి, అద్దానితో సమానమైన హీనస్థితినుండి కార్మికుల రక్షించడం.

18. కార్మిక సంఘాలు పెట్టుకోడానికి, యజమానులతో సహాయ నిరాకరణం చేయడానికి, యజమానులతో చేరిపోవు కార్మికుల తిరగ దీయడానికి, స్వాతంత్ర్యం.

19. జమీందారులు, ప్రభుత్వం, రైతుసంఘాలను, యజమానులు కార్మికుల సంఘాలను తప్పనిసరిగా గుర్తించి గౌరవించాలను.

20. కూలీలకు వుద్యోగాలివ్వడానికి, కూలిచెల్లించడానికి ఎల్లడల నిర్బంధంగా కూలీ దుకాణముల ( Labor Exchanges) పెట్టవలెను.

21. జీవితాధారమునకు తగినకూలి, వారమునకు 40 గంటలవరకే కూలిచేయు వసతి, ఆరోగ్యప్రదమైన గృహములు కర్మాగారములు అవసరం.

22. ముసలితనము, జబ్బులు, అవిటితనం, నిరుద్యోగం వగైరా యిబ్బందులనుండి కార్మికుల రక్షించడానికై 'భీమా'ల నేర్పరచుట (Insurace) పనిచేస్తూవుండగా అవిటితనం బొందే వ్యవసాయిక కూలీలకు నష్టపరిహారమివ్వడం.

23. జీతభత్యాలమీదనే సంవత్సరానికి నెలపర్యంతం, వ్యవసాయిక, తదితర కూలీలకు, సెలవిచ్చుట, చూలాలులైన స్త్రీ కూలీలకు రెండునెలలవరకు జీతభత్యాల మీద సెలవిచ్చుట.

24. పాఠశాలకు పోదగిన బిడ్డలను ఫ్యాక్టరీలలోను, స్త్రీలు, బిడ్డలను గనులందును కూలీలుగా పెట్టుకోరాదు.



—: వ్యవసాయికుల అవసరాలు :—

25. తాలూకుదారులు, జమీందారుల పెత్తనాన్ని తొలగించడం.

26. సహకార సంఘాలద్వారా, సాగుదల వృద్ధిచేయడం.

27. శిస్తుబకాయిలను, పాతఅప్పులభారాన్ని తొలగించడం. (ప్రభుత్వమే ఆభారాన్ని కొంతవరకు భరించవచ్చును.)

28. జీవితాధారానికి చాలనంత భూవసతిగల రైతులను ప్రత్యక్షంగా పరోక్షంగా వచ్చిపడే భూమిశిస్తు వగైరా శిస్తులనుండి తప్పించడం.

29. ఇప్పటి భూమిశిస్తు జమీందారులు బొందు శిస్తులను చాలావరకు తగ్గించడం, రీసెటిల్మెంట్లుమానడం, భూమిశిస్తు హెచ్చింపకపోవడం, అంత అశాస్త్రీయంగావసూలు చేయబడుచున్న మామూళ్లు, నిర్బంధంగా చేయింపబడుచున్న పనులనుండి విముక్తి గల్గించడం.

30. భారత ప్రభుత్వంద్వారా, దిగుమతులపై వేయబడు శిస్తుల భారాన్ని తగ్గించి, కార్మిక కర్షకుల రక్షించడం.

(ఆంధ్ర)

31. రైతులకు, కరవులువలన, అగ్ని పశుజాడ్యములవలన కలుగు నష్టాలను తొలగించుటకై 'భీమా' లను ఏర్పరచుట.

32. రైతులు, కూలీలమధ్య సామరస్యమును పెంపొందించి, కూలీలను రక్షించడానికి "ట్రేడుబోర్డులను స్థాపించడం. (ఆంధ్ర)

33. సాగునకు లాయఖైన బంజరు భూములన్నిటిని, దానాదమన విక్రయాది హక్కులు లేకుండా, వ్యవసాయిక కూలీల సహకార వ్యవసాయసంఘముల కివ్వడం, ధర్మాదాయములు, స్థానికసంస్థలకు చెందిన భూములను, సహకార వ్యవసాయసంఘములకే, భరింపదగిన మక్తాల పైన కౌళ్ళకు యిప్పించడం. (ఆంధ్ర)

34. కౌలునకు యితరులభూముల సాగుచేయుచున్న రైతులను రక్షించడం. (ఆంధ్ర)

35. సహకారగిడ్డంగులు, సహకార వ్యవసాయవస్తువిక్రయ శాలలను ఏర్పరచుట. విదేశీయ ధాన్యాలపోటీని తగ్గించుట.

—: కార్యసాధనా విధానము :—

1. కాంగ్రెసుచేత, తమకార్యక్రమము, ఆశయముల అంగీకరింపబడునట్లు చేయుటకై, కాంగ్రెసులోచురుకుతనంగా సాంఘికవాదులు పనిచేయవలెను. (కాంగ్రెసునకు లక్ష్యమైన సంపూర్ణ స్వాతంత్ర్యమును శాంతి యుతమార్గములద్వారా సంపాదించుటకు కాంగ్రెసు సాంఘికవాదులు పూనుకొందురు.)



2. సాంఘికతత్వమును వృద్ధిపరచుటకు, జాతీయస్వాతంత్ర్యమును సంపాదించుటకు, సాంఘికవాదులు, కార్మిక, కర్షకసంఘములు, యువజన సమితులు, స్త్రీలసంఘములు, ఐచ్ఛికసేవాదళముల నేర్పరచవలెను. అవి యున్నచోట్ల వానియందు ప్రవేశించవలెను.

3. సామ్రాజ్యసంబంధమైన యుద్ధముల నెదుర్కొనుట, ప్రాపంచికవ్యవహారముల గమనించి జాతీయోద్యమమును ప్రోద్బలపరచుట.

4. రాజ్యాంగవిషయికమైన సంప్రతింపులతో సంబంధము కల్పించుకోకపోవడం.

5. అవసరమున్నప్పుడు కార్మికకర్షకులు తమ యజమానులతో సహకారము మానడం.

6. జాతీయోద్యమమునెదిరించు ఎల్లసంస్థలను బహిష్కరించడం.

—: అధ్యక్షుల ప్రత్యేక మనవి. :—

ఆంధ్ర దేశీయులారా! సాంఘికవాదమన్న యెవ్వరు భయపడాలసిన పనిలేదు. సాంఘికవాదమును రైతుసంఘాల కార్యాచరణ ద్వారా చాలావరకు ఆంధ్రులకు క్రిందటి 11 సంవత్సరాలనుండి పరిచయ మొనర్చ కొందరము ప్రయత్నిస్తున్నాము. రైతు యుద్యమాన్ని ప్రోత్సహించి, రైతు రక్షణ సంఘాధర్మాలను, జమీందారీ రైతుల కోర్కెలను అభిమానించిన ఆంధ్రులకు పైన పేర్కొనబడిన సాంఘిక

వాదుల కార్యప్రణాళిక ఆశ్చర్యము గొల్పజాలదు. మనదేశపు ప్రభుత్వము యిప్పటికే, నల్లమందు, ఉప్పు, రైళ్లు వగయిరా వాణిజ్యముల స్వయముగా నడుపుచున్నది. ఖనిజములను, భూమిని తన యాధీనమందుంచు కొన్నది. కనుక వివిధ వాణిజ్యములపై ప్రభుత్వము పెత్తనము చేయాలనడంలో వైపరీత్యము యేదియులేదు. అన్ని వాణిజ్యాలను ప్రభుత్వం సహాయం చేయాలని కోరే మనము, వాటిమీద ప్రభుత్వం పెత్తనం చేయాలనడం న్యాయమేకదా? ఆదాయపుపన్ను, వారసత్వపు ఆస్తులమీద పన్నులు వేయడం న్యాయమని ప్రభుత్వపు కమిటీలే శిఫార్సుచేసి యున్నవి. సాముదాయక వ్యవసాయం కావాలని, పంజాబు రైతులే ప్రభుత్వాన్ని కోరుతున్నారు. వ్యవసాయ సహకార సంఘాలను మన లేబరు డిపార్టుమెంటు వారే యేర్పాటు చేస్తున్నారు. భూమి శిస్తును, రైతులమీద, కూలీలమీద పడే శిస్తుల తగ్గించాలని మనవారంతా కోరుతున్నారు.

రైతు సోదరులారా! సాంఘిక వాదులంటే సందేహించవద్దు. మీరిన్నాళ్లనుండి కోరుతూవున్న సంస్కరణలనే సాంఘికవాదులు ఆశించుతున్నారు. సాంఘికవాదమంటే రైతువాదమన్నమాటే. మీకూలీలతో మీరు సఖ్యమొనర్చుకొంటే, మీరు మీభూముల స్వయముగా సాగుచేసుకుంటే మీరు పరస్పరముగా సహకారంచేసుకుంటూ మీభూముల సాగుచేస్తే, సాంఘిక తత్వప్రాబల్యతద్వారా మీకన్నివిధాల లాభం కల్గుతుంది. ఇప్పుడుమీకుండే భూములను యెవ్వరు లాగివేయరు.



ఇప్పటికి మీకుదక్కే ఆదాయం సాధ్యమయ్యే జీవితసౌకర్యాలు అధికము కావడానికే సాంఘికవాదులు ప్రయత్నిస్తారు. కనుక మీరంతా అధిక సంఖ్యాకులుగా, రైతు సంఘాలలోచేరి,వాని ద్వారా సాంఘికవాదుల సంఘాలమీద పెత్తనం సంపాదించుకోండి.

హరిజనులారా, కార్మిక సోదరులారా! సాంఘికవాదం అంటరానితనానికెదురు, బానిసత్వానికి విరోధి. రైతులకే భూములన్నీ అమరకమైనవని దిగులుపడవలదు. మనదేశాన గల, సాగుకు లాఖీయైన భూమిలో మూడవవంతుకుమించి యింకా బంజరుగానేయున్నది. దాన్నంతా మీసహకారసంఘములకు యిప్పించడానికే సాంఘికవాదులు పూనుకొందురు. ఇప్పటికే సాగుచేయబడుచుండే భూములలో చాలాభాగము, ప్రజాసంస్థలకు చెందివున్నవి. వాటిని మీసంఘాలకే, చౌక మక్తాలమీద కౌలునకు యిప్పించాలను. మీకుదక్కుచున్న కూలి హెచ్చాల, కల్గుచున్నకష్టాలు తగ్గాల, మీఅవసరాలను అందరు గమనించాల. యిప్పటి పరిస్థితులలో, మీరు రైతులతో సహకారము చేసుకొనుట లాభకరం. కనుక, అధిక సంఖ్యాకులుగా మీరుకార్మికసంఘాలలోచేరి, సాంఘికవాదుల సంఘాలపై పెత్తనము చేయవలెను.

వాదుల కార్యప్రణాళిక ఆశ్చర్యము గొల్పజాలదు. మనదేశపు ప్రభుత్వము యిప్పటికే, నల్లమందు, ఉప్పు, రైళ్లు వగయిరా వాణిజ్యముల స్వయముగా నడుపుచున్నది. ఖనిజములను, భూమిని తన యాధీనమందుంచు కొన్నది. కనుక వివిధ వాణిజ్యములపై ప్రభుత్వము పెత్తనము చేయాలనడంలో వైపరీత్యము యేదియులేదు. అన్ని వాణిజ్యాలను ప్రభుత్వం సహాయం చేయాలని కోరే మనము, వాటిమీద ప్రభుత్వం పెత్తనం చేయాలనడం న్యాయమేకదా? ఆదాయపుపన్ను, వారసత్వపు ఆస్థులమీద పన్నులు వేయడం న్యాయమని ప్రభుత్వపు కమిటీలే శిఫార్సుచేసి యున్నవి. సాముదాయక వ్యవసాయం కావాలని, పంజాబు రైతులే ప్రభుత్వాన్ని కోరుతున్నారు. వ్యవసాయ సహకార సంఘాలను మన లేబరు డిపార్టుమెంటు వారే యేర్పాటు చేస్తున్నారు. భూమి శిస్తును, రైతుల మీద, కూలీలమీద పడే శిస్తుల తగ్గించాలని మనవారంతా కోరుతున్నారు.

రైతు సోదరులారా! సాంఘిక వాదులంటే సందేహించవద్దు. మీరిన్నాళ్లనుండి కోరుతూవున్న సంస్కరణలనే సాంఘికవాదులు ఆశించుతున్నారు. సాంఘికవాదమంటే రైతు వాదమన్నమాటే. మీకూలీలతో మీరు సఖ్యమొనర్చుకొంటే, మీరు మీభూముల స్వయముగా సాగుచేసుకుంటే మీరు పరస్పరముగా సహకారంచేసుకుంటూ మీభూముల సాగుచేస్తే, సాంఘిక తత్వప్రాబల్యతద్వారా మీకన్నివిధాల లాభం కల్గుతుంది. ఇప్పుడుమీకుండే భూములను యెవ్వరు లాగివేయరు.



ఇప్పటికి మీకుదక్కే ఆదాయం సాధ్యమయ్యే జీవితసౌకర్యాలు అధికము కావడానికే సాంఘికవాదులు ప్రయత్నిస్తారు. కనుక మీరంతా అధిక సంఖ్యాకులుగా, రైతు సంఘాలలోచేరి, వాని ద్వారా సాంఘికవాదుల సంఘాలమీద పెత్తనం సంపాదించుకొండి.

హరిజనులారా, కార్మిక సోదరులారా! సాంఘికవాదం అంటరానితనానికెదురు, బానిసత్వానికి విరోధి. రైతులకే భూములన్నీ అమరకమైనవని దిగులుపడవలదు. మనదేశాన గల, సాగుకు లాభమైన భూమిలో మూడవవంతుకుమించి యింకా బంజరుగానేయున్నది. దాన్నంతా మీసహకారసంఘములకు యిప్పించడానికే సాంఘికవాదులు పూనుకొందురు. ఇప్పటికే సాగుచేయబడుచుండే భూములలో చాలాభాగము, ప్రజాసంస్థలకు చెందివున్నవి. వాటిని మీసంఘాలకే, చౌకమక్తాలమీద కౌలునకు యిప్పించాలను. మీకుదక్కుచున్న కూలి హెచ్చాల, కల్గుచున్నకష్టాలు తగ్గాల, మీఅవసరాలను అందరు గమనించాల. యిప్పటి పరిస్థితులలో, మీరు రైతులతో సహకారము చేసుకొనుట లాభకరం. కనుక, అధిక సంఖ్యాకులుగా మీరుకార్మికసంఘాలలోచేరి, సాంఘికవాదుల సంఘాలపై పెత్తనము చేయవలెను.

జాతీయవాదులారా! మీయందరివలెనే, సాంఘికవాదులును శాంతియుతమార్గములనే అవలంబించెదరు. మీవలెనే వారును సంపూర్ణస్వరాజ్యాన్ని అభిలషించెదరు. ఐతే, వారు రాచకీయస్వరాజ్యంతోబాటు ఆర్థికస్వరాజ్యాన్ని సాధించాలంటున్నారు. కనుక సాంఘికవాదులసూత్రాలను అభిమానించుతూ, వారియుద్యమాన్ని మహాత్ముడే ఆశీర్వదించినారు. కనుక వారివాదమును ప్రచారమును గౌరవింపప్రార్థితులు.

—: నూతన స్థాయిసంఘ నిర్మాణము :—

1935 జనవరి నెలాఖరులోగా నూతన యెన్నికల ద్వారా క్రొత్తరాష్ట్రసంఘమును, నిర్మించి, సమావేశపరచుటకు, ఇప్పటి స్థాయిసంఘమువారిచే నిర్ణయింపబడు కాన్‌స్టిట్యూషను ప్రకారం, ఈ సంఘములో అనుబంధ సంఘాలుగా చేర్చబడే, కార్మిక కర్షక, యువజన, యువతీసంఘాల ప్రతినిధులచే సమకూడిన, జిల్లాసంఘముల నిర్మించి, వానినుండియు, సరాసరి అనుబంధ సంఘాలనుండియు, రాష్ట్రసంఘపు నూతన ప్రతినిధుల నియమించి, అవసరమైన యితర పెద్దలు, సుముఖుల కొలదిగా చేర్చుకొనుటకు యిప్పటి స్థాయిసంఘమునకు అధికారము బెజవాడలో జూను 22 తేదీన సమావేశమైన ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సోషలిస్టుల సభ వారు తీర్మానించినారు.



ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సాంఘికవాదుల సంఘము.

తాత్కాలిక కార్యనిర్వాహకులు.

అధ్యక్షులు:—ఆచార్య గో॥ రంగనాయకులు,
రామానీడువిద్యాలయం, నిడుబ్రోలు (పోస్టు)

ఉపాధ్యక్షులు:—శ్రీయుత వెన్నెలకంటి రాఘవయ్య
,, ఉన్నవ లక్ష్మీనారాయణ
,, న్యాపతి నారాయణమూర్తి
,, కల్లూరు సుబ్బారావు
,, షేక్ గాలీబుసాహెబు
,, వాడ్రేవు జగ్గరాజు

కార్యదర్శులు:—జొన్నలగడ్డ రామలింగయ్య
జాతీయవిద్యాలయం, మంతెనవారిపాలెం (పోస్టు)
బసవరాజు రంగశాయి, ఏలూరు.

కోశాధ్యక్షులు:—అన్నె అంజయ్య

స్థాయిసంఘమునందు యింకా 62 సభ్యులు కలరు.

---

రామకృష్ణ ప్రింటింగువర్క్సు, తెనాలి.